ANDHRA JYOTHI

4 APR 2020

# సైకిల్‌పై తిరుగుతూ.. లాక్‌డౌన్‌పై ఆరా తీస్తూ..



పోలీసు అధికారితో మాట్లాడుతున్న మంత్రి కృష్ణారావు

యానాం, ఏప్రిల్ 3: పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పాండిచ్చేరిలో శుక్రవారం సుమారు పది కిలో మీటర్లు సైకిలుపై తిరిగారు. తన నివాసం నుంచి జిప్మెర్ అసుపత్రి వరకు వెళ్లి ఆ మార్గంలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఆరోగ్య శాఖ సిబ్బందితో మాట్లాడి లాక్‌డౌన్ పరిస్థితిపై సమీక్షించారు. బస్టాండు ఆవరణలో ఏర్పాటుచేసిన కాయగూరల దుకాణాన్ని పరిశీలించి ధరలు అందుబాటులో ఉన్నాయో లేదో తెలుసుకున్నారు. పలు రకాల కూరలు కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లారు.



టామాటాలు కొనుగోలు చేస్తున్న మల్లాడి

PRAJA SAKTHI

4 APR 2020

# కూరగాయల పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి- యానాం

కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో ఓల్డ్ ఏజ్ హోమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వ్యవస్థాపక అధ్యక్షుడు, పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు 16,500 కుటుంబాలకు కూరగాయలు అందించేందుకు చర్యలు చేపట్టారు. రోజుకి ఆరు వేల మందికి వీటిని అందించనున్నారు. ప్రతిఒక్కరూ ఆయా గ్రామాల్లో భౌతికదూరం పాటించినట్లయితే పంపిణీ చేయగలమన్నారు.

## ప్రత్యేకాధికారిగా కుమార్ నియామకం

యానాం : కరోనావైరస్ నివారణకు మరిన్ని చర్యలు చేపట్టేందుకు పుదుచ్చేరి ప్రభుత్వం యానాంకు ప్రత్యేకాధికారిగా ఎల్ కుమార్‌ను నియమించింది. యానం వచ్చిన ఆయన ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీన, ఎస్‌పి భక్తవత్సలం, స్పెషల్ ఎస్‌పి నల్లం కృష్ణరాయబాబులతో సమావేశమై కరోనా వైరస్ నివారణ చర్యలపై చర్చించారు. అనంతరం యానాం ప్రాతంలో గల చెక్ పోస్టులను పరిశీలించారు.

ANDHRA PRABHA

4 APR 2020

# కరోనాపై సమిష్టిగా పోరాడుదాం : మంత్రి మల్లాడి

యానాం, ప్రభన్యూస్ :

ప్రధాని మోడీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ప్రజలు అందరూ ఇంట్లోనే ఉండి కరోనాపై 130 కోట్ల మంది ఈ నెల 5 ఆదివారం రాత్రి 9 గంటలకు తమ తమ ఇళ్ల ముందుకు వచ్చి కొవ్వొత్తులు, దీపాలు, మొబైల్ ఫ్లాష్ లైట్లు టార్చ్ లైట్లు ఇలా ఏది వీలైతే అది వెలిగించాలని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పిలుపు నిచ్చారు. ఆ సమయంలో ప్రతి ఇంటిలోనూ విద్యుత్ దీపాలు పూర్తిగా ఆర్పేయాలన్నారు. తొమ్మిది నిముషాల పాటు దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ దీనిని పాటించి కరోనాపై పోరులో కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి, కారేకల్ మాహే, యానాం ప్రజలు మన ఐక్యతను చాటిచేప్పాలన్నారు